5

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత

సంపుటి - 2 సంచిక -20 మంగళవారం 18 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

### భారత్-న్యూజిలాండ్ నిర్ణయం



**న్యూఢిల్లీమార్చి17(జర్నలిస్ట్ వార్త):** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిష్టోఫర్ లక్సన్ తో భేటీ- అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. న్యూజిలాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజిలాండ్‌లోని ఎన్‌ఆర్‌ఐలు నిలుస్తున్నారని ప్రశంసించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# బిసిలకు 42%

### అసెంబ్లీలో బిసి,ఎస్సీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం

**బిసి రిజర్వేషన్ బిల్లు కోసం**

**కేంద్రంపై ఒత్తిడి**

**తానే నాయకత్వం వహిస్తానన్న సిఎం రేవంత్**

**ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన విపక్ష బిఆర్ఎస్**






**హైదరాబాద్,మార్చి17(జర్నలిస్ట్ వార్త):** రిజర్వేషన్ల సాధనాకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. **మిగతాది 2లో...**

### తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా

## శ్రీవారి దర్శనం



**మార్చి 24 నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు**

**సోమ, మంగళవారాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం**

**బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం**

2లో.

# పాలన అట్టర్‌ప్లాప్

**తెలంగాణలో పిచ్చిడి చేతిలో రాయిలా పాలన**

**మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..**

**మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు ఎన్నో బాధలు పడ్డారు**

**రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం**

**రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం : అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్**



**హైదరాబాద్,మార్చి17(జర్నలిస్ట్ వార్త):**
గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లు ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ప్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. **మిగతా 2లో...**

## కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ



అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం
కేటీఆర్, హరీశ్ రావుతో తీన్మార్ మల్లన్న సమావేశం
బీసీ నేతలతో కలిసి కేటీఆర్‌కు మల్లన్న మెమోరాండం

2లో.

### రిజిస్ట్రేషనకు

## స్లాట్ బుకింగ్



2లో.

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానం**

**ఏప్రిల్‌తొలివారంలో పైలెట్ ప్రాజెక్టు**

**15నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి**

**నిషేధిత జాబితాలోని స్థలాలను రిజిస్ట్రేషన్ చేస్తే అధికారులపై కఠినచర్యలు**

**సమీక్షా సమావేశంలో మంత్రిపొంగులేటి**

**ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశాలు**

### నియోజకవర్గాల పునర్విభజనను

## వాయిదా వేయాలి



**ప్రస్తుత పద్ధతితోతెలంగాణకు తీరని నష్టం**

**కేంద్రంలోదక్షిణాది రాష్ట్రాల పాత్ర అనివార్యంకావాలి**

**జాతీయ పార్టీలు ఒకపాలసీ తీసుకురావాలి**

**అఖిలపక్షసమావేశంలో ఆయా పార్టీల అభిప్రాయం**

**బిజెపి, బిఆర్ఎస్ గైర్హాజరు**

2లో.

### తెలుగు వర్సిటీకు

## సురవరం ప్రతాపరెడ్డి పేరు

**పొట్టి శ్రీరాములు త్యాగాలను ఎన్నటికీ మరువం**

**కొందరు ప్రజల్లో అపోహలు కలిగించేలా కుట్రలు**

**ఇదివరకు పలు సంస్థలకు పేర్లను మార్చిన సందర్భాలున్నాయి**

**అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి**



2లో.

## తెలుగు వర్సిటీ పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా

# సురవరం ప్రతాపరెడ్డి పేరు

**పొట్టి శ్రీరాములు త్యాగాలను ఎన్నటికీ మరువం**

**కొందరు ప్రజల్లో అపోహలు కలిగించేలా కుట్రలు**

**ఇదివరకు పలు సంస్థలకు పేర్లను మార్చిన సందర్భాలున్నాయి**

**అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్,**మార్చి17(జర్నలిస్ట్ వార్త):** తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుకు బదులు.. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డిపేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలు కలుషితమయ్యాయో నాయకుల ఆలోచనలు కలుషితమయ్యాయో తెలియడం లేదన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని.. వారి ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి



పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు.

# తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం

హైదరాబాద్: **మార్చి17(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు ఉంటాయని టీటీడీ వెల్లడించింది. కాగా, గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రజాప్రతినిధులను అప్పటి టీటీడీ పాలకులు, అధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు స్వీకరించే విధానం అమలు కానుంది.సోమ, మంగళవారాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం కేటాయింపు ఉంటుంది. అలాగే బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం ఉంటుంది. ఒక ప్రజాప్రతినిధి తాలూకు ఒక సిఫార్సు లేఖపై ఆరుగురికి మించకుండా దర్శన అవకాశం కేటాయించనుంది. ఏపీ ప్రజా ప్రతినిధులకు ఇకపై సోమవారం దర్శనానికి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. దానికి బదులుగా ఆదివారం దర్శనం కోసం శనివారం నాడు టీటీడీ లేఖలు స్వీకరించనుంది. సుదీర్ఘంగా చర్చించి, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు టీటీడీ వెల్లడించింది. ఈ మార్పులను దృష్టిలో ఉంచుకొని సిబ్బందికి సహకరించాలని భక్తులను టీటీడీ కోరింది.

# కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ

హైదరాబాద్: **మార్చి17(జర్నలిస్ట్ వార్త):**
అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బహిష్కృతనేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావుతో భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ నేతలను కోరారు. బీసీ నేతలతో కలిసి కేటీఆర్‌కు మల్లన్న మెమొరాండం అందించారు. అలాగే బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ వేదికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ పార్టీ నేతలను కోరారు. వీరి భేటీపై సోషల్ మీడియాలో భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. కాగా, పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో మల్లన్నను ఈ నెల 1న పార్టీ నుంచి కాంగ్రెస్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 5న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలని పేర్కొంది. అయితే, తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాలేదు. అందుకే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

# రిజిస్ట్రేషన్లనకు స్లాట్ బుకింగ్

హైదరాబాద్: **మార్చి17(జర్నలిస్ట్ వార్త):**
ప్రజలకు సమర్ధవంతంగా, సులువుగా, పారదర్శకంగా అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలందించే విధం గా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ తో పాటు బయోమెట్రిక్ విధానాన్ని తీసుకురానున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం సచివాలయంలో స్టాంప్స్ అండ్ రిజిస్టేషన్స్ శాఖపై మంత్రి సుధీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సెక్రెటరీ జ్యోతి బుద్ధప్రకాష్, సిసిఎల్ఎ కార్యదర్శి మందా మకరంద్, ఐటి సెక్రెటరీ బావేష్, ఆ రు జోన్ల డిఐజిలు, ఉమ్మడి జిల్లాల జిల్లా రిజిస్ట్రార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ ప్రస్తుతం
ఒక డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌కు కనీ సం 45 నిమిషాల నుంచి గంటకు పైగా సమయం పడుతోందని, ఈ స్లాట్ బుకింగ్ విధానం ద్వారా పది నుంచి 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ఈ విధానాన్ని ఏప్రిల్ మొ దటి వారంలో పైలట్ ప్రాజెక్టుగా కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలుచేయనున్నట్లు వెల్లడించారు. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం సామాన్యులు నిరీక్షించే పరిస్థితి లేకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఆర్టిఫిషియ ల్ ఇంటెలిజెన్స్, చాట్ బాట్స్ సేవలను వినియోగించుకోవాలని ఆయన అధికారులకు సూచించా రు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ అర్గనైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు.
నిషేధిత జాబితాలో ఉన్న ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ సబ్ రిజిస్ట్రార్‌లు రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను ఏర్పాటుచేసి నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరిచి రెవెన్యూ శాఖకు అనుసంధానం చేయాలని సూచించారు. నిషేధిత జాబితాలో ఉన్న గజం స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. నిషేధిత జాబితాలో ఉన్న ఆస్తులలో గతం భూమిని రిజిస్ట్రేషన్ చేసినా మరుక్షణంలోనే తన కార్యాలయంతో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ప్రధాన



కార్యాలయంలో డిస్‌ప్లే అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి వివరించారు. లక్షలాది కుటుంబాలకు మేలుచేసే ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. జిల్లా రిజిస్ట్రార్‌లు ప్రతిరోజు దీనిపై సమీక్షించాలని, ఎల్‌ఆర్‌ఎస్ ధరఖాస్తులపై ఎలాంటి సందేహాలున్నా ఉన్నతాధికారులను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకుని సమస్యలను పరిష్కరించాలే తప్ప పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు. తప్పు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయవద్దని అధికారులకు హితవు పలికారు.

# బి సి లకు 42%

**(మొదటి పేజి తరువాయి)**

1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ శాసనభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు- దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు- తెలుగు యూనివర్సిటీ-కి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు- స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

# పాలనఅట్టర్‌ఫ్లాప్

**(మొదటి పేజి తరువాయి)**

2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు' అంటూ ఫైర్ అయ్యారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు.
కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్‌పై దృష్టి పెట్టాలని హితవుపలికారు. పదిహేనేళ్ళగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటికీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏకపక్ష రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణపై ఎంత ఖర్చు అవుతందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యా బలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నియోజకవర్గాల పునర్విభజనను వాయిదా వేయాలి

**ప్రస్తుత పద్ధతితోతెలంగాణకు తీరని నష్టం**

**కేంద్రంలోదక్షిణాది రాష్ట్రాల పాత్ర అనివార్యంకావాలి**

**జాతీయ పార్టీలు ఒకపాలసీ తీసుకురావాలి**

**అఖిలపక్షసమావేశంలో ఆయా పార్టీల అభిప్రాయం**

**బిజెపి, బిఆర్ఎస్ గైర్హాజరు**



హైదరాబాద్: **మార్చి17(జర్నలిస్ట్ వార్త):**
కేంద్ర ప్రభుత్వం ఏర్పాటులో దక్షిణాది రాష్ట్రాల పాత్ర అనివార్యం గా ఉండేవిధంగా నియోజకవర్గాల పునర్విభజన ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజనపై సోమవారం సాయంత్రం అసెంబ్లీ ఆవరణలోని కమిటీ హాల్ లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కాంగ్రెస్, సిపిఐ, ఎంఐఎం, సిపిఎం, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్, రిపబ్లిక్ కన్ పార్టీ ఆఫ్ ఇండియా నేతలు పాల్గొని వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణా ది రాష్ట్రాలు, వాటిలో ప్రధానంగా తెలంగాణ నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాన్ని ఎలా ఎదుర్కోవాలనే అంశంపై విస్తృతంగా చర్చలు, ఆలోచనలు చేయాలని సమావేశానికి హా జరైన రాజకీయ పక్షాలకు ఉపముఖ్యమంత్రి కో రారు. మన గౌరవం, ప్రాధాన్యత కాపాడుకుంటూ భారత దేశంలో మనందరి పాత్ర ఉండాలని ము ఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కోరిక మేరకు ఈ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయ న తెలిపారు.అఖిలపక్ష సమావేశానికి బిఆర్ఎస్ నేతలను కూడా ఆహ్వానించినప్పటికీ వారు ప్రత్యే క రాజకీయ కారణాల తో సమావేశానికి హాజరు కాలేమని చెప్పారని ఆయన వివరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పార్లమెంట్ సమావేశంలో బిజీగా ఉండడంతో పాటు ప్రత్యేక రాజకీ య పరిస్థితుల నేపథ్యంలో హాజరు కాలేదన్నా రు. సమావేశానికి హాజరైన నాయకులు ఇచ్చిన స మాచారం మేరకు భవిష్యత్తులో ఈ అంశంపై ఏవిధంగా ముందుకు వెళ్లాలనే ప్రణాళిక రూపొందించుకునే అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన ఏర్పాటును వ్యతిరేకిస్తూ శాసనసభలో చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేసి కేం ద్రానికి పంపించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీ అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలో ఆందోళనలకు దారితీయకుండా మరికొంతకాలం ఇదే విధానం కొనసాగించాలని, నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఆలోచన చేయకపోతే ప్రమాదం ఉందన్న స్పృహ వారికి కలగజేయాలిని సీనియర్ నేత, మాజీ మంత్రి కె.జానారెడ్డి అభిప్రాయపడ్డారు.ఒక శాస్త్రీయపరమైన నిర్ణయం వచ్చేవరకు నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉత్తరాదిలో పెరుగుతున్న సీట్ల శాతానికి అనుగుణంగా దక్షిణాది రాష్ట్రాల్లోనూ సీట్ల సంఖ్య పెంచాలని సిపిఐ శాసనసభ పక్ష నేత కె. సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒకవైపు ఈ అంశంపై పోరాటం చేస్తూ మరోవైపు సైంటిఫిక్ పరిష్కారం కోసం రాష్ట్రంలోని రాజకీయ పక్షాలు నిత్యం ఆలోచన చేయాలని కూనంనేని, వెస్లీలు అభిప్రాయం వ్యక్తం చేశారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నియోజకవర్గ పునర్విభజనపై జాతీయస్థాయిలో ఒక పాలసీని తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫెడరల్ స్టేట్ అంటే ప్రతి రాష్ట్రానికి సమాన హక్కు ఉండాలి, నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేయడం అభినందనీయమని సిపిఎం మాస్ లైన్ నేత హనుమేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఉత్తరాదిలో పెరుగుతున్న సీట్ల శాతం ప్రకారం దక్షిణాదిలోను నియోజకవర్గం పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ప్రాథమిక సమావేశమేనని రాబోయే రోజుల్లో విస్తృతంగా ఈ అంశంపై చర్చ, కార్యక్రమాలు చేపట్టాలని అఖిలపక్ష సమావేశానికి హాజరైన నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన వ్యతిరేకిస్తూ అఖిలపక్ష కమిటీ ఏ నిర్ణయం తీసుకున్న ఆచరణలో పెట్టేందుకు సిద్ధమని సమావేశానికి హాజరైన పార్టీల నేతలు తెలిపారు. సమావేశానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.జానారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, ఎంఐఎం శాసనసభక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా నాయకులు హనుమేష్, సూర్యం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, నెల్లికంటి సత్యం, రిపబ్లిక్ ఆన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి సిహెచ్.బాలకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
మంగళవారం 18 మార్చి 2025

# ఇతరుల మార్కులతో పోల్చుకొని ఒత్తిడికి గురి కావొద్దు.

**-మానసికంగా ధైర్యంగా ఉండండి. - పరీక్షలు రాసే విద్యార్థులకు మానసిక వైద్యులు డా.రాగిణి సూచనలు**





**సత్తుపల్లి/మార్చి17(జర్నలిస్ట్ వార్త):** ఇతరుల మార్కులతో పోల్చుకొని ఒత్తిడికి గురి కావొద్దని మానసిక వైద్యులు డా.రాగిణి అన్నారు. పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎర్రగడ్డ (హైదరాబాద్) మానసిక వైద్యశాల వైద్య నిపుణురాలు డాక్టర్. రాగిణి సోమవారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుకు పలు సూచనలు చేశారు. అధిక శాతం మార్కుల సాధనలో భాగంగా కొందరు విద్యార్థుల్లో ఓ రకమైన ఆందోళన చేద్దావాద్దన్నారు. శారీరకంగా, మానసికంగా అలసిపోయి ఆందోళన . పరీక్షల సమయంలో మానసిక స్థితి బాగుండాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి మానసికంగా ధైర్యంగా ఉన్నప్పుడు మైండ్ చురుగ్గా పనిచేస్తుందన్నారు. మానసిక ఆందోళన, ఒత్తిడి దూరం చేసుకుని స్వేచ్ఛగా పరీక్షలు రాస్తే ఆశించిన విజయం సొంతం చేసుకోవచ్చని డా .రాగిణి పేర్కొన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారం, తగిన విశ్రాంతి అవసరమని సూచించారు. శారీరక , మానసిక ఒత్తిడికి గురైనట్లు అనిపిస్తే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు చెప్పాలని అన్నారు. పరీక్షలే జీవితం కాదన్నారు. ఇతరుల ర్యాంకులతో పోల్చుకొవద్దని తెలిపారు. తల్లిదండ్రులు తరచూ పిల్లలతో మాట్లాడుతూ వారిని ప్రోత్సహించాలని అన్నారు. పిల్లలు ఒత్తిడికి గురైనట్లు అనిపిస్తే మానసిక వైద్యులతో కౌన్సిలింగ్ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఒత్తిడిలో ఉన్నప్పుడు పిల్లలు ఆహారం పట్ల ఆసక్తి తగ్గిస్తారు. ఫలితంగా వారిలో ఏకాగ్రత తగ్గుతుందన్నారు. సమయానుకూలంగా తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని సూచించారు. నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం, పాలు, పండ్లు , ఆకుకూరలు కలిగిన పోషక ఆహారం తీసుకోవడం మంచిదన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





భూపాలపల్లి/మార్చి17(జర్నలిస్ట్ వార్త):ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వాటిని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు.

పరిష్కరించబడిన ఫిర్యాదులపై వచ్చే వారం సమగ్ర నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తు.చ. తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అధికారుల హాజరు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బొల్లం అంజన్న అనే దివ్యాంగుడు తనకు ఐదు సంవత్సరాలు నుండి పింఛను వస్తున్నదని ప్రస్తుతం పింఛను రావడం లేదని తిరిగి పింఛను మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు.

మల్హర్ మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు కుమార్ తాను కూలి పనులకు వెళ్ళగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఇళ్ళు దగ్ధమయ్యాయని, ఆస్తి నష్టం జరిగిందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని చేసిన దరఖాస్తును కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన భీమవరం శంకరాచారి తాను తెలంగాణ గ్రామీణ బ్యాంకు చెల్పూరు బ్రాంచ్ లో పంట రుణం తీసుకున్నానని, బ్యాంక్. మేనేజర్ తప్పిదం వల్ల రుణం మాఫీ కాలేదని, తన కూతురు పంట రుణం తీసుకున్నట్లు నమోదు చేశారని, సరిచేసి తనకు రైతు రుణమాఫీ చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఎల్డిఎం కు ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం పెరుకపల్లి గ్రామానికి చెందిన మాదం కుమార్ స్వామి నీటి సమస్యతో బాధపడుతున్నారని ఇంటి నిర్మాణం చేపట్టిన తనకు నీటి సౌకర్యం లేక వేరే గ్రామం నుంచి నీళ్లు తేవాల్సిన పరిస్థితి వచ్చిందని కావున తనకు మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కి ఎండార్స్ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





భూపాలపల్లి/మార్చి17(జర్నలిస్ట్ వార్త): ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 21వ తేది నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు జరుగుతున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయతి రాజ్, మున్సిపల్, ట్రెజరి, సమాచార, ఆర్టీసీ, రవాణా, పోస్టల్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు,1724 మంది బాలికలు మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

ఉదయం.9:30 నుండి మధ్యాహ్నం12:30 వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్దులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని, విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లును తహాశీల్దార్లు పరిశీలించి ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు. చీఫ్ సూప రింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్లు, ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారని తెలిపారు చెప్పారు. సెంటర్ కస్టోడియన్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10 వ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరీక్షలు ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలపై కాకుండా క్లోజ్డ్ వాహనాలలో పోలీస్ భద్రత నడుమ తరలించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారు లను ఆదేశించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని. మున్సిపల్, పంచాయతి అధికారు లను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు మొబైల్ సేవల వాహనం ఏర్పాటు చేయాలని వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర ముందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. పరీక్షల విధులు నిర్వహించు సిబ్బందికి సైతం కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనింతించాలని తెలిపారు. తనిఖీకి వచ్చే అధికారులను సైతం సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించడం వల్ల ఫోటోలు తీసి ప్రశ్నపత్రాలను లీక్ చేసే అవకాశం ఉంటుందని తద్వారా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడతారని ఆయన పేర్కొన్నారు. బెంచీలు, ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యం ఉండాలని, ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని ఏదైనా సమస్య ఉంటే వెంటనే తక్షణమే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా రూట్లు వారిగా అదనపు బస్సులు ఏర్పాటుచేయాలని ఆర్టీసీ సిఎంకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, క్రైమ్ డిఎస్పీ నారాయణ, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి అంగడి వేలం

రాయపర్తి/మార్చి17(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే వారాంతపు సంత అంగడి వేలం పాటను ఈ నెల 19 న మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పంచాయితీ కార్యదర్శి వల్లే వినోద్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి అంగడి వేలం కం టెండర్ ను గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్,మండల పంచాయితీ అధికారి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ఆసక్తి ఉన్న వారు సకాలంలో పాల్గొనాలని అన్నారు.

# ఎల్లమ్మ గుడి నిర్మాణానికి 50,000 విరాళం



రాయపర్తి/మార్చి17(జర్నలిస్ట్ వార్త):మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తుల ఆరాధ్య దైవం ఎల్లమ్మ గుడి నిర్మాణానికి సహకరించాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కోరగా తక్షణమే స్పందించిన ఆయన సోమవారం ఎల్లమ్మ గుడి కమిటీ సభ్యులకు తన ఫౌండేషన్ తరపునా 50,000 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి,సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య,గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి,చిర్ర బిక్షపతి, చిర్ర ఎల్లయ్య, చిర్ర సోమన్న, చిర్ర యాకయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం చోరీ



**కల్లూరు/మార్చి17(జర్నలిస్ట్ వార్త):** రేషన్ బియ్యం చోరీ జరిగింది సంఘటన మండల పరిధి చిన్న కోరుకొండి గ్రామంలో చోటుచేసుకొంది. ఆదివారం తెల్లవారుజామున రేషన్ షాప్ తాళాలు పగలగొట్టి 180 బస్తాలు రేషన్ బియ్యం గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని రేషన్ షాప్ డీలర్ గుడిద బిక్షాలు సోమవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయశారు. బియ్యం చోరీ ఘటనపై కల్లూరు ఎస్సై హరిత,తహశీల్దార్ సాంబశివుడు సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన రేషన్ షాప్ పరిశీలించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై హరిత తెలిపారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లపై కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం



భూపాలపల్లి/మార్చి17(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లపై భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహంవ్యక్తం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో నిధులు చెల్లించకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారని ఘోరి కొత్తపల్లి మండలం, బాలయ్యపల్లి గ్రామానికి చెందిన యాదగిరి చేసిన పిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మేనేజర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు ఎందుకు జమ చేస్తున్నారని, ప్రజలను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా సర్దుబాటు చేసే అధికారం మీకు లేదని, ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు జమ చేయొద్దని తక్షణమే నిధులు చెల్లింపులు చేయాలని మేనేజర్ ను ఆదేశించారు. చెల్లింపుపై తనకు సమగ్ర సమాచారం ఇవ్వాలని, జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చల్లగరిగలో కూడా ఇలాంటి సంఘటన జరిగిందని, మున్ముందు ఇలాంటి ఫిర్యాదులు వస్తే చైర్మన్ కు నివేదిక పంపుతామని ఆయన స్పష్టం చేశారు.

# బోథ్ నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించాలలి



**బోథ్ /మార్చ్17(జర్నలిస్ట్ వార్త):** బోథ్ నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించాలని బోథ్ పట్టణ విడిసి అధ్యక్షులు అల్లకొండ పోతన్న అన్నారు. సోమవారం బోథ్ పట్టణ విడిసి నిర్మల్ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు రాత్రి హైదరాబాద్ నుండి బోథ్ వరకు ఇదివరకు బస్సు సౌకర్యము ఉండేదాని. ఇప్పుడు హైదరాబాద్ నుండి బోథ్ కు వచ్చే బస్సు రావడం లేదన్నారు. దీనివలన ఎంతోమంది ప్రజలు విద్యార్థులు ,ఎందరో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. హైదరాబాద్ టూ బోథ్ కు బస్సుని యధావిధిగా నడిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో బోథ్ పట్టణ ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో గొలుసు అపహరణ

కల్లూరు/ మార్చి17(జర్నలిస్ట్ వార్త ):
మహిళ మెడలో గొలుసు అపహరణ జరిగిన సంఘటన మండల పరిధి కొర్లగూడెం గ్రామంలో జరిగింది. సోమవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో బైరెడ్డి పద్మావతి భర్త ప్రతాప్ రెడ్డి వయసు 50 సంవత్సరాలు ఇంటి ముందు పనిచేస్తుండగా మెడలో 25 గ్రాముల నాన్ తాడు ను గుర్తు తెలియని దొంగలు మెడలో నుంచి గుంజుకొని వెళ్లారు. గొలుసు అపహరణ పై పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై డి హరిత తెలిపారు.

## కల్లెడ ఆర్డీఎఫ్ పాఠశాలలో సాంప్రదాయ సంబరాలు



పర్వతగిరి/మార్చి17(జర్నలిస్ట్ వార్త): మండలంలోని కల్లెడ ఆర్డీఎఫ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సోమవారం హాల్ టికెట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రాచకొండ అశోక చారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారుపోతుల శ్రీనివాస్, అసిస్టెంట్ హెచ్ఎం గంజి మహేందర్, కోఆర్డినేటర్స్ ఆర్. అనిల్, ఏ. సంతోష్ కుమార్, జి. రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పురోహితులు దామోదర చారి పాల్గొని, విద్యార్థులందరికి ఆశీస్సులు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు ఉచిత అద్దాలను పంపిణీ

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి/మార్చి17(జర్నలిస్ట్ వార్త): విద్యార్థు ల్లో కంటి సమస్యలను పరిష్కరించేందుకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

సోమవారం, ఐడీఓసీ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దృష్టి లోపంతో బాధపడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల కంటి పరిరక్షణకు అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గత నెలలో కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కంటి చూపు సమస్యలున్నట్లు గుర్తించిన విద్యార్థులకు తిరిగి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి భూపాలపల్లిలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించిన 658 మంది విద్యార్థుల్లో 292 మందికి మొదటి విడతగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని, మిగిలిన విద్యార్థులకు త్వరలో కంటి అద్దాలు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. కంటి పరీక్షల నిర్వహణ కోసం చిట్యాల, మహాదేవ్‌పూర్ మండలాలను యూనిట్‌గా తీసుకుని 4 ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. ఈ టీముల్లో ఇద్దరు వైద్యులు, ఇద్దరు ఫార్మసిస్టులు, ఒక ఏఎన్ఎం, ఆప్తమాలజిస్టులు పర్యవేక్షణలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని అన్నారు. విద్యార్థుల దృష్టి సమస్యలను తొందరగా గుర్తించడం ద్వారా, వారి విద్యాభ్యాసంపై దుష్ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ



అధికారి డా మధుసూదన్, ఆర్బిఎస్కే కో ఆర్డినేటర్ డా శ్రీనివాస్, పిఓ ప్రమోద్, ఆర్బిఎస్కే సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కులకై ఉద్యమించాలి

**పర్వతగిరి/మార్చి17(జర్నలిస్ట్ వార్త):** ఉద్యోగుల హక్కులకై ఉద్యోగ సంఘాల నేతలు ఉద్యమించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ - గెజిటెడ్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్య కన్న అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి నిండు అసెంబ్లీలో ఉద్యోగుల డిఎలు, పెండింగ్ బిల్లుల గురించి అడుగవద్దు వేతనాలు 1 తేదీన ఇవ్వడమే గగనంగా ఉందన్నారు. అదికూడా రిజర్వ్ బ్యాంక్ లో చేబధలు తీసుకొని ఇస్తున్నామని స్పష్టంగా చేసినా ఉద్యోగ సంఘాల జెఏసి ఆటూ చెప్పుకునే నాయకులు, ఛైర్మెన్లు ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఏ రాష్ట్రంలోనైన ఇన్ని విధాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయా? ఆలోచించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఇప్పటికైనా అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలతో సమన్వయం చేసుకొని, ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్లులు



పిఆర్సి, ఫిట్మెంట్ ఇతర బిల్లులైన, జిపిఎఫ్ లోన్ అంటే బిడ్డల పెళ్లిళ్లు, ఇల్లు కట్టుకోవడానికి, లేదా పిల్లల చదువులకు పెట్టుకునే లోన్ తన స్వంత కష్టార్జితమైన ఆ లోన్ కూడా ఇవ్వడం లేదు సరెండర్ లీవ్, ఇతర బిల్లులు కూడా ఇవ్వడం లేదన్నారు. మరి ఇలాంటప్పుడు ఉద్యోగుల కుటుంబాలు ఎలా గడుస్తాయని, ముఖ్యమంత్రి ప్రజలతో పాటు ఉద్యోగులకు రావలసిన అన్ని బిల్లులు పునరాలోచించి ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు ఏ బిల్లులు ఇప్పించలేని స్థితిలో ఉన్నప్పుడు ఇప్పుడున్న నాయకులు ఉన్నారు. ప్రజల కొరకు ప్రభుత్వాలు నడుపుతారు కానీ ప్రభుత్వ పథకాలను అమలు చేసే క్రమంలో ప్రభుత్వ ఉద్యోగులే కీలకమన్నారు. అటు ప్రజలకు, ఇటు ప్రభుత్వానికి మధ్యలో వారధులుగా ఉంటారు కదా, మరి అలాంటప్పుడు ఎందుకు ఉద్యోగుల మీద ఇంత వివక్ష అన్నారు. సంక్షేమ పథకాలకు నిధులు తెచ్చిన విధంగా ఉద్యోగులకు అవసరాల రిత్యా అదేవిధంగా తెచ్చి ఇవ్వవచ్చు కదా అని అంటున్నారు. గతంలో నాయకులు నేనంటే నేనని మందు వరుసలోకి వచ్చి ఉద్యోగుల ఒకరోజు మూలవేతనం కట్ చేసి ఇచ్చారు కదా, ఇప్పుడు అదే క్రమంలో ప్రభుత్వంతో చర్చించి ఉద్యోగులకు రావలసిన అన్ని బిన్ఫిట్స్ ఇప్పించాలని జెఏసి నాయకులను డిమాండ్ చేశారు.

# ఘనంగా ముత్యాలమ్మ జాతర

### - అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

### - ఆలయ సమీపంలో అన్నదాన కార్యక్రమాలు



**దామరచర్ల/మార్చి17(జర్నలిస్ట్ వార్త):** నల్గొండ జిల్లాలోని దామచర్ల మండలం ముత్యాలమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించే జాతరకు నల్గొండ జిల్లాలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తజనంతో సందడిగా మారిపోతుంది. జాతరకు విచ్చేసిన భక్తుకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన సౌకర్యం కల్పిస్తారు. ఈ అన్నదాన కార్యక్రమాలు కుడి ధర్మకర్తలు నిర్వహిస్తారని చెబుతున్నారు. ప్రతి ఏటా నిర్వహించే జాతరలో ఈసారి గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారని జాతర నిర్వాహకులు వివరిస్తున్నారు.

# మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి

### - ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు బిర్రు మహేందర్ మాదిగ



**పర్వతగిరి/మార్చి17( జర్నలిస్ట్ వార్త):**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య మాదిగ అధ్యక్షతన చేపట్టిన దీక్ష కార్యక్రమం సోమవారం నాటికి 6వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాదిగలను నమ్మించి, ఒకపక్క ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉంటున్నామని మాయమాటలు మాట్లాడి, మరోపక్క వర్గీకరణ లేకుండా ఉద్యోగ నియామకాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం కరువైందని మాట్లాడారు. ఎందుకంటే ఎస్సీ వర్గీకరణ చేశానని చెప్పుకునే ముఖ్యమంత్రి మొక్కుబడిగా చేసి, మాదిగలకు వర్గీకరణ రీత్య ఉద్యోగాలు ఇవ్వకపోవడం, ఉద్యోగాలు మాలలకు మాదిగలకు అరెస్టులు, మొన్న డీఎస్సీ ఫలితాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి, మాదిగలకు న్యాయం చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి మోసం చేయడం జరిగిందన్నారు. చివరి క్షణంలో తెలంగాణ రాష్ట్రంలో వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో మాల ఎమ్మెల్యేలు చివరి ప్రయత్నం చేయబోతున్నారు. ఎస్సీ రిజర్వేషన్ల పెంపు పేరుతో మరోసార వర్గీకరణను అడ్డుకునే ప్రయత్నం జరగబోతుందని చెప్పుకొచ్చారు. కావున నియోజకవర్గంలో ఉన్నటువంటి మాదిగలు, మాదిగ ఉపకలాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్గీకరణ వ్యతిరేక శక్తులకు బుద్ధి చెప్పి వర్గీకరణ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణనను అసెంబ్లీ సమావేశాల్లో చట్టం తీసుకొస్తామని చెబుతూనే డీఎస్సీ ప్రస్తుతం గ్రూప్ 1,గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగాల ఫలితాలను విడుదల చేసి, మాదిగ, ఉప కులాల ప్రజలను తీవ్ర అన్యాయానికి గురి చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను 3 గ్రూపులుగా కాకుండా 4 గ్రూపులు (ABCD) గా వర్గీకరణ చేసి, జనాభా తమాషా ప్రకారం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ, చట్టం చేసేంత వరకు దీక్షలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, కట్కూరి వెంకట్ మాదిగ, సంస్కృతి కళామండలి నాయకులు గడ్డం నరహరి, సింధు, చిన్న పెల్లి శ్రావణ్ మాదిగ, పసుల కుమార్ మాదిగ, మంద అనిత స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ మూడు కాదు నాలుగు గ్రూపులుగా చట్టబద్ధత కల్పించాలి



**బోథ్ /మార్చి17(జర్నలిస్ట్ వార్త):**
అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే ఎస్సీ వర్గీకరణ బిల్లును చెట్టబద్ధత కల్పించే విషయంలో మూడు గ్రూపులు కాకుండా నాలుగు గ్రూపులుగా చట్టబద్ధత కల్పించి 59 షెడ్యూల్ కులాలకు సామాజిక న్యాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అలా కాకుండా మూడు గ్రూపులుగా కేటాయిస్తే మొదటి గ్రూపు జాబితాలో ఉన్న షెడ్యూల్ కులాలకు అన్యాయం జరిగే అవకాశం ఉన్నందున సామాజికంగా ఆర్థికంగా ఎదిగినటువంటి షెడ్యూలు కులాలను మొదటి జాబితాలో చేర్చడానికి ప్రభుత్వం పూను కుంటున్నది అలా చేయడంవల్ల మొదటి గ్రూపులో ఉన్న కులాలకు పూర్తిగా అన్యాయం జరిగే అవకాశం ఉన్నది భవిష్యత్తులో మొదటి గ్రూపులో ఉన్న షెడ్యూల్ కులాల వారు మళ్లీ ఉద్యమించడానికి అవకాశం ఉన్నందున అంబేద్కర్ కలలుగన్న కనుమరుగయ్యే మొదటి గ్రూపులో చేర్చే ఎదిగిన కులాలను పులులను, సింహాలను, మేకల మరియు గొర్రెల మందలో చొరబడి చేర్చినట్లుగా అవుతది అందువల్ల సామాజికంగా ఆర్థికంగా ఎదిగినటువంటి అభివృద్ధి చెందినటువంటి నాలుగవ గ్రూపుగా చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ యొక్క దీక్షలు అన్నకు సమాధి ఆదేశాల మేరకు ఆరవ రోజు చేరుకున్నాయి ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుడాల స్వామి మాదిగ, జిల్లా మండల నాయకులు కారం రవి మాదిగ, అన్నె పాగ అశోక్ మాదిగ, మండల నాయకులు బరికుంట సుభాష్, అయిండ్ల మహేష్ కారం లక్ష్మణ్, బెక్కం రాజు, ఎడ్ల దశరథ్, జెల్ల సురేందర్, నల్ల శ్రీధర్ లు ఉన్నారు


# మాదిగల ఉగ్రరూపానికి గురికా వద్దు

### -ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ



**ధర్మసాగర్/ మార్చి17 (జర్నలిస్ట్ వార్త):** మాదిగల ఉగ్రరూపానికి గురికా వద్దని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం సోమవారం రోజు కు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ..ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకుండా ఉన్నత ఉద్యోగాల ఫలితాలను వెల్లడించి. మొదటినుండి తనకు అన్ని విధాలుగా అండగా ఉండి రాజకీయంగా ఎదగడానికి బిక్ష పెట్టిన మాదిగ జాతిని మోసం చేసిన మోసగాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతికి న్యాయం చేస్తానని నిండు శాసనసభలో మాట్లాడి నేడు దాన్ని విస్మరించి దగకోర్ ముఖ్యమంత్రిగా మాదిగ జాతిని విస్మరించి మాలలకు ఒత్తసు పలికిన సందర్భంగా ఇట్లాంటి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రాజకీయంగా భూస్థాపితం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. ఇకనైనా. సోయి తెచ్చుకొని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించి ప్రతి ఉద్యోగంలో మాదిగలకు రిజర్వేషన్ల వాటా కల్పించాలని డిమాండ్ చేస్తున్నము లేనిపక్షంలో మాదిగల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ వికలాంగుల హక్కుల మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ గంగారపు బిక్షపతి మాదిగ, గంగారపు రాజేందర్ మాదిగ, ఇంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ప్రధాన రహదారి లో వెలగని వీధి లైట్లు



**కల్లూరు/మార్చి17(జర్నలిస్ట్ వార్త):**
మేజరు గ్రామం పంచాయితీ ప్రధాన రహదారి పైన టీటీడీ కళ్యాణ మండపం వద్ద నుంచి ప్రభుత్వ హాస్పటల్ వరకు గల వీది లైట్ల లేక అగమ్య గోచారం. రోజులు గడుస్తున్న వీధి లైట్లు వేయట్లేదు అని ప్రజలు గుస గుస లు గవర్నమెంట్ హాస్పిటల్ వైపు నుండి కల్లూరు సెంటర్ వైపు వచ్చే దారిలో వీధి లైట్లు లేక డివైడర్ కనపడక డివైడర్ పైకి పలు వాహనాలు ఎక్కి ప్రమాదాలు బారిన పడిన ఇంకా లైట్లు వేయకుండా డివైడర్లకు సూచిక బోర్డులు ఏర్పాటు చెయ్యాలని సంబదించిన అధికారులు స్పందించి వెంటనే వీదిలైట్లు, డివైడర్ సూచిక బోర్డు లు ఏర్పాటు చెయ్యాలి అని ప్రజలు వాహన దారులు కోరుకుంటున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత

**- అందుబాటులోకి రాని మెరుగైన వైద్య సేవలు - సబ్ సెంటర్లలోనూ అదే పరిస్థితి**

**- అటకెక్కిన 24 గంటల హామీ - మూలకుపడ్డ 30 పడకల ఆసుపత్రి**



**పర్వతగిరి/మార్చి17(జర్నలిస్ట్ వార్త):** మండలానికి ఏకైక దిక్కైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు ఉన్నప్పటికీ సిబ్బంది కరువయ్యారు. మొదటి ఏఎన్ఎంలు లేకపోవడంతో 2 వ ఏఎన్ఎంలతోనే నెట్టుకొస్తున్నారు. మండల వ్యాప్తంగా 10 హెల్త్ సబ్ సెంటర్లు ఉన్నప్పటికీ వాటిల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన స్థానికులైన కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్ రావులు ఆసుపత్రిని 24 గంటల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేస్తామని, 30 పడకల హాస్పిటల్ గా తీర్చిదిద్దుతామని హామీలు ఇచ్చారు. అటువంటి హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేక అటకెక్కాయనే చెప్పాలి. సౌకర్యాల కొరతతో అందుబాటులోని హాస్పిటల్స్ అభివృద్ధికి నోచుకోక అత్యవసర పరిస్థితుల్లో మండల ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితులు దాపురించాయి.

## సిబ్బంది కొరతతో ఇబ్బందులు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు హెల్త్ సబ్ సెంటర్లలో సిబ్బంది కొరతతో ఇబ్బందులు తప్పడం లేదు. మొదటి ఏఎన్ఎంల పోస్టులు ఖాళీగా ఉండగా 2వ, ఏఎన్ఎంల తోనే నెట్టుకొస్తున్నారు. ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు ఖాళీగా ఉండడంతో చిన్నపాటి పరీక్షలకు కూడా ప్రైవేట్ ల్యాబ్ లను ఆశ్రయించాల్సి వస్తుంది. ప్రైవేట్ ల్యాబ్లు స్థానికంగా లేకపోవడంతో పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. దీంతో సరైన వైద్యం, ఆరోగ్య పరమైన పరీక్షలకు అవకాశం లేక వైద్యం ఓ అందని ద్రాక్షలా మారింది. ఆసుపత్రితో పాటు సబ్ సెంటర్లలో 2వ ఏఎన్ఎం పోస్టులతో పాటు ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## స్థలం ఉన్న వినియోగంలో లేదు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థలం విరివిగా ఉన్నప్పటికీ వినియోగంలో లేకుండా పోతుంది. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో అదే ప్రాంగణంలో నూతన భవనం నిర్మించారు. కానీ పాత భవనం, సిబ్బంది క్వార్టర్లను తొలగించకపోవడంతో స్థలం వాడుకోవడానికి వీలు లేకుండా పోతుంది. 108 వాహన సిబ్బందికి గాను ఒక గదిని కేటాయించారు. ఆయుష్ ఆసుపత్రికి గాను మరొక గదిని కేటాయించారు. పాత భవనాలను తొలగిస్తే వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మించే అవకాశం ఉంటుంది.

## ఆసుపత్రిలో తాగునీరు కరువు

మండలంలోని 33 గ్రామాల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే దిక్కు కావడంతో ఆయా గ్రామాలనుంచి ప్రజలు ఆసుపత్రికి వైద్యం కోసం తరలి వస్తుంటారు. ఈ క్రమంలో ఆసుపత్రిలో తాగునీరు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కల్లెడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చినపాక శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో ఆసుపత్రికి వచ్చేవారి కోసం వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. కానీ అది ప్రారంభానికి నోచుకోకపోవడంతో వృధాగా మారింది. అసలే వేసవికాలం దప్పిక తీర్చుకోవడానికి ప్రతి ఒక్కరు నీటి కోసం వెతుకుతారు. ఎక్కడ నేటి సౌకర్యం లేకపోయినా దుకాణాలు వెతుక్కుని మినరల్ బాటిల్ కొనుక్కుని మరి దాహాన్ని తీర్చుకుంటారు. అనారోగ్య సమస్యతో ప్రాథమిక హెల్త్ సెంటర్ వచ్చేవారకి త్రాగునీటి కొరతతో పాటు రన్నింగ్ వాటర్ కొరత తీవ్రంగా తయ్యారయింది. ఆసుపత్రిలో ఏమైనా చిన్నపాటి సర్జరీలు చేయాల్సి వస్తే, రన్నింగ్ వాటర్ లేకపోవడంతో వైద్యులకు, సిబ్బందికి తిప్పలు తప్పడం చెబుతున్నారు.

## వేసవిలో సేవలందేనా?

ప్రస్తుతం వేసవికాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లో ప్రజలు భయపడుతున్నారు. వడదెబ్బతో ఇబ్బందులు పడే పరిస్థితుల్లో ప్రజలు ఆసుపత్రులకు పరుగులు పెట్టే అవకాశాలు ఉంటాయి. అలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు వీలు లేకుండా సిబ్బంది కొరత తలెత్తి, వేసవి కాలం ప్రభావం ప్రజలపై పడుతుందన్న అనుమానాలు లేకపోలేదు.

## 24 గంటల హామీ అమలయ్యేనా?

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడంతో పాటు 30 పడకలకు పెంచుతామని గత ప్రభుత్వంలో మంత్రి పదవులు అనుభవించిన స్థానికులైన కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్ రావులు హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం మారినా హామీలు మాత్రం నెరవేరలేదు. దీంతో ఆసక్తిగా ఎదురుచూసిన ప్రజలు నిరాశపడ్డారు. 24 గంటల పాటు వైద్యం అందుతుందని, ఏ సమయానికి ఆసుపత్రికి వచ్చిన వైద్యులు అందుబాటులో ఉంటారని ఆశపడ్డ మండల ప్రజలకు భంగం వాటిల్లింది. ఇప్పటికైనా 24 గంటల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడంతో పాటు 30 పడకల సామర్థ్యానికి పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి చేసే నాయకుడిపై అబద్ధాల ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రతినిధులు

**బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి -బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్**

బోథ్/ మార్చి17(జర్నలిస్ట్ వార్త):అభివృద్ధి చేసే నాయకుడిపై అబద్ధాల ప్రచారం చేయడం సరి ఐయ్యింది కాదని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్ అన్నారు. సోమవారం బోథ్ మండలకేంద్రంలో మాట్లాడుతూ
కాంగ్రెస్ అబద్ధాల ప్రతినిధిగా చంటి బీఆర్ ఎస్ పార్టీ పై విషయాప్రచారం మానుకోవాలన్నారు.
60 ఏండ్ల కాంగ్రెస్ చీకటి పాలనలోంచి బయటపడ్డ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో బంగారు తెలంగాణ దిశగా అభివృద్ధి చెందిందన్నారు.ప్రత్యేకంగా రాష్ట్రంలో విద్య వైద్యంపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టి పెట్టి రాష్ట్రంలో దాదాపు 1000 కి పైగా గురుకుల గిరిజన, ఆశ్రమ, మైనార్టీ, బీసీ పాఠశాలలను అభివృద్ధిచేశారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఫుడ్ పాయిజన్ వల్ల 49 మంది విద్యార్థులను పొట్టనపెట్టుకుందని, ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం పాలన తీరు కాదా...అని



ప్రశ్నించ్చారు...?? మెస్ చార్జీలు పెంచినా ఇచ్చొడ మండలంలోని మెడిగూడలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల పేద విద్యార్థులకు నూనెతో కాకుండా కేవలం నీరు పోసి ఉప్మా వండి పెట్టింది మీ కండ్లకు కనిపించలేదా అన్నారు.పోయిన సంవత్సరం డిసెంబర్ 10, వతేదినా వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికల హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ జరిగి 15 మంది ఆసుపత్రిలో చేరింది వాస్తవం కాదా...?నవంబర్ 26 2024 మాగానూరు జిల్లా ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి 30 మంది విద్యార్థులు ఆసుపత్రిలో చేరింది వాస్తవం కాదా.. అన్నారు..?
అసిఫాబాద్ జిల్లా వాంకిడి ఆశ్రమ పాఠశాలలో విషాహారం తిని మృతి చెందిన శైలజ వాస్తవం కాదాఅని సూటుగా ప్రశ్నించ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంహయాంలో ముమ్మరంగా కేవలం ఎలుక కాట్లు, కుక్క కాట్లు, పాము కాట్లు, కరెంటు షాకులు తప్ప పెద్దగా ఉద్ధరించింది ఏది లేదన్నారు.
కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకునేందుకే అబద్ధాల ప్రతినిధిని పెట్టుకొని అభివృద్ధి కోసం, నియోజకవర్గ అవసరాల కోసం, నియోజకవర్గ ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని తప్పుగా గుర్తించి రాజకీయ పబ్బం కోసం పన్నగాలు చేపడుతున్నారు.నిజంగా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థుల పట్ల బాధ్యత ఉంటే దర్యాప్తులు ఎందుకు చేయలేదు వారి కుటుంబాలను ఎందుకు పరమర్శించలేదు అండగా ఎందుకు నిలబడలేదో చెప్పాలన్నారు.

# సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి



తల్లాడ/మార్చి17(జర్నలిస్ట్ వార్త):తల్లాడలో సీసీ రోడ్డు పనులకు తల్లాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. బస్టాండ్ వెనుక ప్రాంతంలో సిసి రోడ్డు నూతనంగా నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఆయన కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ల లేక స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, దాని దృష్టిలో పెట్టుకొని రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు యాచ వరకు విజయ రెడ్డి, గుండ్ల కృష్ణ, పంతంగి శ్రీనివాస్, కందికొండ నర్సిరెడ్డి, కోటేరు సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభం చేయాలి

## - రోడ్డు ఎక్కిన గ్రామ ప్రజలు



తల్లాడ/మార్చి17(జర్నలిస్ట్ వార్త): రోడ్డు పనులు ప్రారంభం చేయాలి గ్రామ ప్రజలు రోడ్డు ఎక్కి నిరసన చేశారు. సోమవారం తల్లాడ మండల , ముదునూరు రంగాపురం పలు గ్రామాలకు వెళ్లి రహదారులు కంకర రాళ్లు టూవీలర్ల ప్రయాణం వెళుతున్న ప్రయాణికులపై మోకాళ్ళకి కాళ్ళకి రాళ్లు తగలడం జరుగుతుందని పలు గ్రామ ప్రజలు మా రోడ్డును పరిష్కారం చేయాలని రోడ్డు మరమ్మతులు తక్షణమే చేపట్టాలని గ్రామస్తులు రహదారికి అడ్డంగా నిరసన చేశారు.గ్రామంలో మొన్నటి వర్షాకాలంలో వానలు వల్ల, చెరువు కట్టలు తెగిపోవడం జరిగింది , రంగాపురం నుండి కలగూడెం, బసాపురం.వెళ్లే రోడ్డు వర్షాలు కారణం గా చాలా చోట్ల రోడ్డు మరమ్మత్తులు వరికోతకు రావడం తో రైతులు, పశువులు కి గడ్డి కోసుకుని రావడం కి, వరి కోత మిషిన్స్, ట్రాక్టర్లు వెళ్లడంకి చాలా ఇబ్బంది పిరికడు మట్టి కుడా పోయలేదు, చెరువుల కట్ట రోడ్డు గత రెండు సంవత్సరాల ఆర్ఎంబి రోడ్డు నిర్మించిన , నత్త నడకని సాగుతున్నాయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు, పడుతున్నారు ఎప్పటికైనా ప్రభుత్వం అధికారులు ప్రజలకు న్యాయం చేయాలనిరంగాపురం ముద్దునూరు, ప్రజలు అధికారుల్ని వేడుకుంటున్నారు , ,వర్షాకాలం వస్తే రోడ్డు డ్రైనేజీ వాటర్ పోనీ పరిస్థితి తక్షణమే ఎం డి ఓ నీ పరిష్కరించమని ఈ కార్యక్రమంలో రంగాపురం ముద్దునూరు , టిడిపి రైతు సంఘం నాయకులు రావూరి రవి ప్రసాద్,గొడుగునూరి నర్సిరెడ్డి, శీలంప్రతాపరెడ్డి ,రాములు ,వెంకటేశ్వర్లు,ప్రజలు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో

# పారిశుధ్యం ఎక్కడ..?





**కల్లూరు/మార్చి17(జర్నలిస్ట్ వార్త):** మండలం పరిషత్ కర్యాలయం ఆవర్ణం లో పలు ప్రభుత్వం కార్యాలయాలు సమికృతం గా ఉన్నాయి. అందులో తహసీల్దార్ కార్యాలయం, మండల పశువుల వైద్య శాల, మండల విద్యా శాఖ కార్యాలయం, ఉపాధి హామీ కార్యాలయం, స్త్రీ శక్తి భవనం, వ్యవసాయం రైతు వేదిక కార్యాలయం లు ఉన్నాయి నిత్యం ప్రజా అవసరాల కోసం మండలం లో అన్ని గ్రామాల నుండి ఏదో ఒక పని మీద ప్రభుత్వం కార్యాలయాలకి వస్తూ ఉంటారు.అసలే ఎండలు మండిపోతున్నాయి ప్రభుత్వం కార్యాలయం లో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు నీడ కోసం చెట్ల కింద నిలబడదాం అంటే ఎక్కడ చుసినా చెత్త చెదారం తో అపరి శుభ్రం గా ఉన్న పరిస్థిలు చూసి ప్రజలు అవాక్కు అవుతున్నారు. నిత్యంప్రజా రద్దీ తో ఉండే ప్రభుత్వం కార్యాలయాలే ఇంత అపరిశుభ్రం గా ఉంటే ఇక పల్లెల్లో పారిశుధ్య పరిస్థితి ఏ విధంగా ఉంటుంది అని బహిరంగంగా చేర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల పరిషత్ కార్యాలయం లో పేరుకు పోయిన చేత్త చెదారం తొలిగించి ఆవరణలో శుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## పలు సమస్యలపై ఎమ్మార్వో కు బిజెపి నాయకుల వినతిపత్రం



**తల్లాడ/మార్చి17( జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోసోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో భాగంగా తల్లాడ బిజెపి మండల అధ్యక్షుడు చల్లనాగులు ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి ఎమ్మార్వో కు సోమవారం వినతి పత్రం అందించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిశుభ్రత, దోమల నివారణ, వీధిలైట్లు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణం కొన్ని సమస్యలపై స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు. వినతి పత్రంలో విన్నవించిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు స్వచ్ఛ పాలన అందించాలని కోరారు. తల్లాడ మండల కేంద్రంలోని ఇటీవల నిర్మించిన మరుగుదొడ్లు అందుబాటులో లేవని ప్రభుత్వ చేరడానికి వచ్చే మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని మహిళా సమస్యల దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగీతం సాయిచంద్, చౌడా నాగేశ్వరరావు, వాడవల్లి నాగేశ్వరరావు, బెల్లంకొండ రవితేజ తదితరులు పాల్గొన్నారు

## ఫెలోషిప్ లు గవర్నమెంట్ నామ్స్ లో పనిచెయ్యాలి




**ఖమ్మం/మార్చి17(జర్నలిస్ట్ వార్త):**ఫెలోషిప్ లు గవర్నమెంట్ నామ్స్ లో పనిచెయ్యాలి అల్ ఇండియా క్రిస్టియన్ పూర్ణ కంటి. ఏసుదాస్ అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని పాస్టర్ ఫెలోషిప్ లలో ఉన్న దైవ సేవకులకు ప్రభుత్వనిబంధన మేరకు పనిచెయ్యాలని కోరారు. రూల్ ప్రకారంగా మీరు ఉన్న ఫెలోషిప్ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్నదా? లేదో చూసుకోవాలని తెలిపారు.సమీప భవిష్యత్ లో జరుగబోయే పరిస్థితులకు అనుగుణంగా , ఫెలోషిప్ ల రేణువల్స్ చేయుటకొవలన్నారు.ఈ విషయాలు కేవలం ఖమ్మం జిల్లాకు మాత్రమే కాక, తెలంగాణా రాష్ట్రం లోని అన్ని జిల్లాల సేవకుల ఆలోచించాలన్నారు.

## 40 వేల రూపాయలతో విద్యార్థులకు సౌండ్ సిస్టం బహుకరణ..

-ఔదార్యాన్ని చాటిన ఉపాధ్యాయులు..




**రాయపర్తి/మార్చి17(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు ప్రభుత్వ పాఠశాలలో సరైన సౌండ్ సిస్టం లేక గత కొన్నాళ్లుగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ సమయాల్లో సౌండ్ సిస్టం కిరాయిలకు తెచ్చి వాడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొన్నాళ్లుగా విద్యార్థుల ఇబ్బందులు గమనించిన ఇక్కడి ఉపాధ్యాయులు తమ జీతాల నుండి తలో కొంత డబ్బులను పోగుచేశారు. 40 వేల రూపాయలు వెచ్చించి ఒక ఆంప్లి ఫైర్, రెండు సౌండ్ బాక్సులు, రెండు వైర్లెస్ మైకులను కొనుగోలు చేసి విద్యార్థులకు బహుకరించారు. తమ ఇబ్బందులను గమనించి సౌండ్ సిస్టం బహుమతిగా ఇవ్వడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ.ప్రమోద్ కుమార్ ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు, ఢీ రమేష్, ఎన్ నరేందర్, పీ సమ్మయ్య, ఎం జగన్ మోహన్, బీ మధన కాళేశ్వర్ రావు, సీహెచ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి

### హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా మనుక సతీష్




ధర్మసాగర్ /మార్చి17 (జర్నలిస్ట్ వార్త):హనుమకొండ జిల్లా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన మనుక సతీష్ నియమించడం జరిగిందని. భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నియామక పత్రం అందించారని సోమవారం తెలిపారు. సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి హన్మకోండ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన మనుక సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా నియమించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ హన్మకొండ జిల్లాలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బలోపేతానికి కృషి చేస్తానని. త్వరలోనే రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గారి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు. ప్రభుత్వం వికలాంగులకు అన్ని సంక్షేమ పథకాల్లో ప్రాధాన్య తీయాలని కోరారు. రానున్న రోజుల్లో వికలాంగుల హక్కుల కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బెట్టింగ్‌పై ఉక్కుపాదం

### యాప్‌లు ప్రమోట్ చేస్తున్న 11మందిపై కేసులు

### యువతను పెడమార్గం పట్టిస్తున్నసోషల్ మీడియా ఇన్‌ఫ్లుయన్సర్లు.

### పలువురు టీవీ నటులపై చర్యలు




**హైదరాబాద్: మార్చి17(జర్నలిస్ట్ వార్త):** బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా ఆ యాప్‌లను ప్రమోట్ చే స్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లతో పా టు పలువురు టీవీ నటులపై కేసులు నమోదయ్యాయి. కొద్ది రోజుల క్రితమే బయ్యా సన్నీ యాదవ్‌పై కేసు నమోదుకాగా తాజాగా మరో 11మందిపై పంజాగుట్ట పిఎస్‌లో కేసు నమోదైంది. వినయ్ వంగళ అనే వ్యక్తి ఫిర్యాదుతో ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, టెస్టీ తేజ, కిరణ్ గౌడ్, విష్ణుప్రియ, శ్యామల, రీతూ చౌదరి, బం డారు షేషయాని సుప్రిత, అజయ్, సన్నీ, సుధీర్‌లపై కేసులు నమోదయ్యాయి. వీరిపై 318 (4) బీఎన్ఎస్,3,3(ఎ),4 టీఎస్‌జీఎ,66డి ఐటీఏ చట్టం -2008 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. యూట్యూబ్, వీడియోలు షాట్స్ తీస్తే ఎంత డబ్బు వస్తుంది. మంచి కంటెంట్ అయి తే వ్యూస్‌ని బట్టి చెప్పగలం. కానీ వీడియో మొ దట్లోనో,మధ్యలోనో బెట్టింగ్ యాప్స్‌నకు ప్ర మోషన్లు చేస్తే వేలల్లో, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ నెల 21న సజ్జనార్‌తో సహా కొంతమంది సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాజాగా బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్‌చేస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేయడం గమనార్హం. యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్‌లను సామాజిక మాధ్యమాల్లో ప్రమోట్ చేస్తున్నాడనే కారణంతో యూట్యూబర్ సన్నీయాదవ్‌పై పోలీసులు కొద్ది రోజుల క్రితం కేసు నమోదు చేశారు. తన బైక్ రైడింగ్ అనుభవాలను యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి సామాజిక మాధ్యమాలలో పోస్టు చేస్తూ చాలా చురుకుగా ఉంటాడు. ఈ నేపథ్యంలోనే తన ఫాలోవర్స్ అధికంగా ఉండడంతో పైసలకు ఆశపడి యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడని, శాంతి భద్రతలు కాపాడేందుకు, యువత తప్పుదోవలో వెళ్లకుండా కాపాడేందుకు అతనిపై సుమోటోగా నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లుగా సూర్యాపేట డిఎస్‌పి రవి తెలిపారు.

## హైడ్రాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు

### నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపుతున్నారు : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి17(జర్నలిస్ట్ వార్త):** హైడ్రా నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫోన్ లిఫ్ట్ చేయడు.. ఆయన దగ్గర నుండి ఎలాంటి రెస్పాన్స్ ఉండదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేకే స్పందించకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. మ్యాన్ హట్టన్ ప్రాజెక్టుపై మరోసారి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తా అని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఖాజాగూడలోని కొత్తకుంటలో వంశీరాం బిల్డర్లు నిర్మాణాల విషయంలో ఇటీవల హైడ్రా తీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా హైడ్రాపై మరోసారి ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

# హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల తుది జాబితా విడుదల

**హైదరాబాద్: మార్చి17(జర్నలిస్ట్ వార్త):**రాష్ట్రంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన నియామక పరీక్ష తుది ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతిగృహాల్లో 581 హాస్టల్ వె ల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను టిజిపిఎస్సి సోమవారం వెల్లడించింది. ఈ పోస్టులకు గతేడాది జూన్ 24 నుంచి 29 వరకు కంప్యూటర్ ఆధారిత రాతపరీక్షలు (సిబిఆర్‌టి) నిర్వహించిన కమిషన్, ఆ తర్వాత ధృవపత్రాల పరిశీలన పూర్తి చేసిన విషయం తెలిసిందే. ఈ పోస్టులకు మొత్తంగా 1,45,359 మంది దరఖాస్తు చేసుకోగా.. 82వేల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తం 581 పోస్టులకు గాను 574 మందిని ఎంపిక చేసినట్లు టిజిపిఎస్సి పేర్కొంది. వీరిలో 561 మంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 1, 2, లేడీ సూపర్‌వైజర్ పోస్టులకు ఎంపిక కాగా.. 13 మంది వార్డెన్, మాట్రన్ గ్రేడ్ 1, గ్రేడ్ -2 పోస్టులకు ఎంపికయ్యారని తెలిపింది. ఎంపికైన అభ్యర్థుల జాబితాను టిజిపిఎస్సి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. సంబంధించి నిబంధనలకు అనుగుణంగా తదుపరి ప్రక్రియలను పూర్తి చేసి పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేబినేట్ ఆమోదం



### సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్

**వైఎస్సార్ జిల్లా ఇక వైఎస్సార్ కడప**

**ప్రైవేట్ వర్సిటీ చట్టసవరణ బిల్లుకు ఆమోద ముద్ర**

**కేబినేట్ అనంతరం బాబుతో పవన్ కళ్యాణ్ భేటీ**



అమరావతి **మార్చి17(జర్నలిస్ట్ వార్త):**వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పుపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయించింది. సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్ జిల్లాకు కడప పేరు కలుపుతూ కెబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా పరిగణించనున్నారు. గతంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరు ఉండేది. అయితే గత వైసీపీ ప్రభుత్వం జిల్లా పేరులోని కడప తొలగించింది. దీంతో నాటి నుంచి వైఎస్ఆర్ జిల్లాగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. మంత్రులతో మాట్లాడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. జిల్లా యూనిట్‌గా చేయాలని కొంతమంది మంత్రులు కోరారు. అలా చేస్తే న్యాయ పరమైన చిక్కులు వస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి నివేదికను యధాతధంగా ఆమోదిద్ధామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ కేబినెట్ సమావేశంలో ఆంధప్రదేశ్ ప్రైవేట్ యునివర్సిటీస్ యాక్ట్- 2016 సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది.. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ -టెక్నాలజికల్ యూనివర్సిటీ నంబూరు, పెద్ద కాకానికి బ్రౌన్ ఫీల్డ్ క్యాటగిరి కింద అనుమతిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్, రెగ్యులేషన్ యాక్ట్- 2025 డ్రాఫ్ట్ బిల్లును అప్రూవ్ చేసింది.. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ మున్సిపల్ స్కూళ్లకు ఇది వర్తింప జేయనున్నారు.. ఇక, సీఆర్డీఏ పరిధిలో మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు మేరకు భూములు కేటాయింపునకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.. అమరావతిలోని సీఆర్డీఏ పరిధిలో ఎన్-10 నుంచి ఎన్ 13 వరకు... ఊ1 జంక్షన్ నుండి సీఆర్డీఏ సరిహద్దుల వరకు 1082 కోట్ల రూపాయలతో 400కెవి డిసి లైన్ ఏర్పాటు-కు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మరోవైపు.. బుడమేరు డివిజన్ కు సంబంధించి మెకానికల్, ఎలక్ట్రిక్రల్ యంత్రాల రిపేర్లకు పరిపాలన అనుమతి జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.. ఏపీలో స్టార్ట్ అప్ ఇన్నోవేషన్ ఎకో సిస్టం ఏర్పాటు-కు నిర్ణయం తీసుకున్నారు.. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ స్టార్టప్ పాలసీ 4.0కు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.. ప్రభుత్వ హామీ మేరకు చేనేత కార్మికులకు 200 యూనిట్లు-, పవర్లూమ్‌లకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు ఇచ్చే అంశంపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్న విషయం విదితమే..


కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు ఛాంబర్ కి వెళ్లి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు.. తాజా రాజకీయ పరిణామాలపై సీఎం, డిప్యూటీ సీఎం మధ్య చర్చకు వచ్చినట్టు-గా తెలుస్తుండగా.. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం.. మరోవైపు ఢిల్లీ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధం అయ్యారు.. ఢిల్లీ టూర్‌లో ప్రధాని నరేంద్ర మోడీని కలవనున్న ఆయన.. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులు ప్రారంభించడానికి ప్రధానిని ఆహ్వానించడంపై కూడా చర్చ జరిగినట్లు- తెలుస్తోంది.

# ఛాంపియన్స్ ట్రోఫీతో పాక్‌కు రూ. 740 కోట్లు తీవ్ర నష్టం



2025 ఛాంపియన్స్ ట్రోఫీ వల్ల పాకిస్థాన్?కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన పాక్? ఆర్థికంగా భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. టోర్నమెంట్ నిర్వాహణతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయినట్లు కథనాలు వస్తున్నాయి. దీంతో నష్టాన్ని పూడ్చుకోవడానికి బోర్డు సతమతమవుతోంది. ఆటగాళ్ల ఫీజులు తగ్గించే ఆలోచన చేస్తున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్? ఆతిథ్య హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ స్టేడియాల రెనొవేషన్ పనులపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే 58 మిలియన్ డాలర్లను రావల్పిండి, లాహోర్, కరాచీ స్టేడియాల ఆధునీకరణ పనుల కోసం వెచ్చించింది. ఇక ఈవెంట్ సన్నాహాల కోసం మరో 40 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు 98 మిలియన్ డాలర్ల ఖర్చు అయ్యింది! అయితే హోస్టింగ్ ఫీజు కింద పీసీబీకి 6 మిలియన్ డాలర్లే అందినట్లు తెలుస్తోంది. మరోవైపు టికెట్ విక్రయాలు, స్పాన్సర్?షిప్?లు కూడా అంతంత మాత్రంగానే వచ్చాయి. దీంతో పీసీబీకి దాదాపు 85 మిలియన్ డాలర్లు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఇది పీసీబీకి కోలుకోలేని దెబ్బ అనే చెప్పుకోవాలి. పీసీబీ ఇంతటి భారీ నష్టాన్ని పూడ్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆటగాళ్ల ఫీజుల్లో కోత విధించాలని డిసైడ్ అయ్యిందట. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును రూ.40 వేల నుంచి రూ.10 వేలకు పీసీబీ ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా తగ్గించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. అలాగే ఆటగాళ్లకు 5 స్టార్ హోటల్ వసతులను కూడా తగ్గించి, ఎకానమీ హోటళ్లతో సర్దుకోవాలని బోర్డు సూచించినట్లు సమాచారం.దాదాపు 29ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్?కు ఆతిథ్య హక్కులు దక్కించుకుంటే స్వదేశంలో పాక్ ఆడింది ఒక్క మ్యాచ్ మాత్రమే. అందులోనూ పాకిస్థాన్ ఓడింది. హైబ్రిడ్ మోడల్? వల్ల భారత్?తో మ్యాచ్? దుబాయ్?లో ఆడగా, బంగ్లాదేశ్?తో జరగాల్సిన మూడో మ్యాచ్? వర్షం కారణంగా రద్దైంది. దీంతో ఒక్క విజయం సాధించకుండానే పాక్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

# ముంబయి ఇండియన్స్ ప్లేయర్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నోటీసులు...



ముంబయి ఇండియన్స్ (ఎంఐ) ఆల్ రౌండర్ కార్బిన్ బోష్ కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తాజాగా లీగల్ నోటీసులు జారీ చేసింది. ముందుగా పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో ఆడేందుకు అంగీకరించి, హఠాత్తుగా ఐపీఎల్ లో ఎంఐతో ఒప్పందం చేసుకోవడమే అందుకు కారణం. దక్షిణాఫ్రికాకు చెందిన బోష్ ఈ ఏడాది పాకిస్థాన్ మీదే తన అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌లో సత్తా చాటడం వల్ల అతడిని పీఎస్ఎల్ ఫ్రాంఛైజీ పెషావర్ జల్మి తమ జట్టులోకి తీసుకుంది. జనవరి 13న లాహోర్‌లో జరిగిన పీఎస్ఎల్ ప్లేయర్స్ డ్రాఫ్ట్ పదో ఎడిషన్ సందర్భంగా ఆ ఫ్రాంఛైజీ బోష్ ను కొనుగోలు చేసింది. అయితే, గతేడాది జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో తాము కొన్న దక్షిణాఫ్రికా పేసర్ లిజాడ్ విలియమ్స్ గాయపడడం వల్ల ముంబయి ఇండియన్స్ అతడి స్థానాన్ని బోష్ తో భర్తీ చేసుకుంది. అయితే బోష్ ముందు పీఎస్ఎల్ ఫ్రాంచైజీతో ఒప్పందం చేసుకుని, ఇప్పుడు ముంబయి జట్టుకు మారడంపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో అతనికి లీగల్ నోటీసులు పంపింది. లీగ్ నుంచి నిష్క్రమించడం వల్ల ఎదురయ్యే పరిణామాలను బోష్ కు వివరించింది. ఈ విషయంపై వివరణ ఇవ్వాలని కోరింది.

# ఆరో టైటిల్ కోసం సిద్ధమౌతున్న చెన్నై

ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి అన్ని జట్లు సమూల మార్పులతో బరిలో దిగుతున్నాయి. చాలా జట్లకు సారధులు కూడా మారిపోయారు. గత సీజన్‌లో గ్రూప్ దశకే పరిమితమైన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి అదరగొట్టేందుకు ప్లేయింగ్ 11 సిద్ధం చేస్తోంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఐదు సార్లు టైటిల్ సాధించిన సీఎస్కే ఆరవ టైటిల్ కోసం అన్ని అస్త్రాల్ని సిద్ధం చేస్తోంది. ఈసారి సీఎస్కే జట్టులో సామ్ కుర్రాన్, డెవాన్ కాన్వే, రవిచంద్రన్ అశ్విన్, మహీంద్ర సింగ్ ధోని, రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే టీమ్ పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో ఉంది. ఇక బౌలింగ్ విభాగంలో పతిరానా, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్ వంటి ఆటగాళ్లతో బలంగా ఉంది. ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను రుతురాజ్ గైక్వాడ్ - డెవాన్ కాన్వే ప్రారంభించవచ్చని తెలుస్తోంది. లేదా డెవాన్ కాన్వే-రచిన్ రవీంద్ర ఓపెనర్లుగా దిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇక దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్ మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంటుంది. ఆల్ రౌండర్ కోటాలో శివమ్ దూబే, సామ్ కుర్రాన్, రవీంద్ర జజేజాలకు తిరుగులేదని చెప్పవచ్చు. ఇక పేసర్లుగా మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ ఉంటే స్పిన్నర్‌గా అశ్విన్ కీలకం కానున్నాడు. మహీంద్ర సింగ్ ధోనీ కెప్టెన్ కాకపోయినా అంతా అతని కన్నుసన్నల్లోనే నడవనుంది.




# బీసీసీఐ 'ఫ్యామిలీ మెంబర్స్' రూల్ పట్ల కోహ్లీ అసంతృప్తి!



క్రికెటర్లు విదేశీ పర్యటనలో వారి వెంట కుటుంబ సభ్యులను తీసుకెళ్లకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని విరాట్ కోహ్లీ తీవ్రంగా తప్పుబట్టారు. మ్యాచ్ ఆడే సమయంలో క్రీడాకారులు చాలా ఒత్తిడితో ఉంటారని, ఆ సమయంలో వారికి మద్దతుగా కుటుంబ సభ్యులు ఉండటంలో తప్పులేదని కోహ్లీ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు తోడుగా ఉంటే ఒత్తిడిని అధిగమించి చురుగ్గా ఆడతారని అన్నారు. ఒత్తిడిలో ఉన్న క్రీడాకారులు స్థిరత్వంలో ఉండటం కోసం కుటుంబ సభ్యుల తోడు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పుడు కోహ్లీ వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. క్రికెట్ అభిమానులు, క్రికెటర్లు కోహ్లీకి మద్దతుగా నిలుస్తున్నారు. కోహ్లీ వ్యాఖ్యలకు అనుకూలంగా పోస్టులు పెడుతున్నారు. కోహ్లీ వ్యాఖ్యలకు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తున్న నేపథ్యంలో బీసీసీఐ తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటుందా లేదా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది.

# హైదరాబాద్‌లో ఆపిల్ ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి !



ఐఫోన్ల తయారీ కంపెనీ ఆపిల్ హైదరాబాద్‌లోఉన్న ఫాక్స్‌కాన్ ప్లాంట నుంచి ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తిని ప్రారంభించనుంది. ఈ ఏప్రిల్‌లో వీటి ఉత్పత్తి ప్రారంభించి, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయనుంది. భారత్ నుంచి ఐఫోన్ల తరువాత యాపిల్ చేస్తున్న రెండో ఉత్పత్తి ఎయిర్‌పాడ్స్. ప్రస్తుతం ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి కేవలం ఎగుమతుల కోసమే చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.2023 ఆగస్టులో ఫాక్స్‌కాన్ 3,500 కోట్లతో హైదరాబాద్‌లో ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి అనుమతులు పొందింది. ట్రూ వైర్‌లెస్ డివైజ్‌ల ఉత్పత్తిలో ఆపిల్ ప్రపంచ మార్కెట్ లీడర్‌గా ఉంది. 2024లో ఆపిల్‌కు ఈ విభాగంలో 23.1 శాతం మార్కెట్ వాటా కలిగి ఉంది. రెండో స్థానంలో ఉన్న శాంసంగ్‌కు 8.5 శాతం మార్కెట్ వాటా ఉంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాలోకి వచ్చే దిగుమతులపై ప్రతీకార సుంకాలు విధిస్తామని ప్రకటించడంతో ఇండియాలో కూడా ఆపిల్ తన ఉత్పత్తిని తగ్గించుకోవచ్చని వార్తలు వచ్చాయి. వచ్చే నాలుగు సంవత్సరాల్లో అమెరికాలో 500 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు యాపిల్ ప్రకటించింది.ఈ కారణంతో కూడా బయటి దేశాల్లో ఉత్పత్తిని తగ్గించవచ్చని భావించారు. అయితే ముందు అనుకున్న విధంగానే ఇండియా ప్లాంట్ నుంచి ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి, ఎగుమతులను కంపెనీ ప్రారంభించనుంది. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) తెలిపిన వివరాల ప్రకారం హియర్‌బుల్స్, వేరబుల్స్‌పై భారత్ 20 శాతం దిగుమతి సుంకాలు విధిస్తోంది.

# పెరగనున్న వాహనాల ధరలు



%దేశంలో ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి, వాహన కొనుగోలు దారులకు షాక్ ఇచ్చే వార్తను తెలిపింది. ఈ క్రమంలో ఏప్రిల్ 2025 నుంచి తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు సోమవారం అధికారికంగా ప్రకటించింది. భారతదేశంలో అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి సోమవారం కీలక ప్రకటన చేసింది. ఈ క్రమంలో తన వాహనాల ధరలను ఏప్రిల్ 2025 నుంచి పెంచుతున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో ధరల పెంపు తీసుకున్నామని, ఇది మోడళ్ల తీరును బట్టి మారుతుందని ఆటోమొబైల్ సంస్థ వెల్లడించింది. మారుతి సుజుకి ఇండియా మార్చి 17న రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఈ విషయాన్ని ప్రకటించింది. ధరల పెంపు ప్రకటన తర్వాత మారుతి సుజుకి షేర్ల ధర దాదాపు 2% పుంజుకుంది.

మారుతి సుజుకి ఫిబ్రవరి 2025లో మొత్తం 199,400 యూనిట్ల వాహనాలను విక్రయించింది. గత సంవత్సరం ఇదే నెలలో అమ్ముడైన 197,471 యూనిట్ల నుంచి 0.97% స్వల్ప వృద్ధిని నమోదు చేసింది. ఫిబ్రవరి 2025లో మొత్తం అమ్మకాలలో దేశీయ అమ్మకాలు 163,501 యూనిట్లు, ఇతర %ఓజువీ%లవి 10,878 యూనిట్ల అమ్మకాలు, 25,021 యూనిట్ల ఎగుమతులు ఉన్నాయి. ఈ క్రమంలో ఎగుమతులు సంవత్సరానికి 13.5% తగ్గుదల ను నమోదు చేశాయి.

మారుతి సుజుకి షేర్ ధర ఒక నెలలో 9% కంటే ఎక్కువ పడిపోయింది. మారుతి సుజుకి షేర్లు ఆరు నెలల్లో 5.2% పడిపోగా, ఒక సంవత్సరం కాలంలో 1% స్వల్పంగా పెరిగాయి. కానీ తాజాగా ఈ స్టాక్ ధర పుంజుకుంది. గత రెండు సంవత్సరాలలో మారుతి సుజుకి స్టాక్ ధర 40% ర్యాలీ చేసింది. ఇదే క్రమంలో ఈ కంపెనీ స్టాక్ ఐదు సంవత్సరాలలో 107% మల్టీబ్యాగర్ రాబడిని అందించడం విశేషం.

అయితే తమ కస్టమర్లపై ప్రభావాన్ని తగ్గించడానికి కంపెనీ నిరంతరం కృషి చేస్తుందని, పెరిగిన ఖర్చులో కొంత భాగాన్ని మార్కెట్‌కు బదిలీ చేయాల్సి వస్తుందని కంపెనీ వెల్లడించింది. మారుతి సుజుకి మొత్తం దేశీయ ప్యాసింజర్ వెహికల్ (%ూఎ%) అమ్మకాలు గత నెలలో 0.32% పెరిగి 160,791 యూనిట్లకు చేరుకున్నాయి. వచ్చే నెల నుంచి ఈ కంపెనీ వాహనాల ధరలు పెరగనున్న నేపథ్యంలో మిగతా సంస్థలు కూడా ఇదే ధోరణి కొనసాగించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# ఆండ్రాయిడ్ 11 ఫోన్లకు సపోర్ట్ నిలిపివేసిన యోనో యాప్




భారతీయ స్టేట్ బ్యాంక్ వినియోగదారులకు ముఖ్యమైన అలర్ట్ వెలువడింది. ఎస్‌బీఐ యోనో మొబైల్ యాప్ ఇకపై ఆండ్రాయిడ్ 11 మరియు అంతకంటే ముందు వెర్షన్లలో పనిచేయదని బ్యాంక్ స్పష్టం చేసింది. భద్రత, యాప్ పనితీరు మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్‌బీఐ తెలిపింది. ఆండ్రాయిడ్ పాత వెర్షన్లలో భద్రతాపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో, వినియోగదారుల డేటాను సురక్షితంగా ఉంచడానికి ఈ మార్పు అవసరమని భావిస్తున్నట్టు వెల్లడించింది. చాలామంది వినియోగదారులు పాత ఆండ్రాయిడ్ వెర్షన్లలో యోనో యాప్ ఉపయోగించడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదులు చేశారు. ప్లే స్టోర్ సమీక్షలలో కూడా ఈ సమస్యను గురించి ప్రస్తావించారు. తమ ఆండ్రాయిడ్ ఫోన్లలో యాప్ పనిచేయడం లేదని కొందరు వినియోగదారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఎస్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. కాగా, ఆండ్రాయిడ్ 11 మరియు అంతకంటే ముందు వెర్షన్లలో పనిచేసే శాంసంగ్ గెలాక్సీ ఎస్21 అల్ట్రా, శాంసంగ్ గెలాక్సీ ఎస్20 5జీ, గూగుల్ పిక్సెల్ 4, శాంసంగ్ గెలాక్సీ నోట్ 20 అల్ట్రా 5జీ, వన్ ప్లస్ 8 ప్రో, వన్ ప్లస్ 9 ప్రో, పోకో ఎక్స్3 ప్రో ఫోన్లలో ఇకపై యోనో యాప్ ను యాక్సెస్ చేయలేరు. యూజర్లు తమ ఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేసుకోవాలని లేదా కొత్త వెర్షన్‌కు మద్దతు ఇచ్చే ఫోన్లను ఉపయోగించాలని ఎస్‌బీఐ సూచించింది.

# స్వల్పంగా తగ్గిన పసిడి ధర..



రోజురోజుకూ పెరుగుతూ పోతున్న పసిడి ధరలు దిగొస్తున్నాయి. రెండు రోజులుగా స్వల్పంగా ధరలు తగ్గాయి. ఆదివారంతో పోలిస్తే సోమవారం ఉదయం 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.89,560 కి చేరింది. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములు రూ. 82,100 గా ఉంది. ఆదివారంతో పోలిస్తే ఇది రూ.100 తక్కువ. ఇక కిలో వెండి ధర రూ.1,11,900 గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలలో బంగారం రేట్లు ఎలా ఉన్నాయంటే.. హైదరబాద్‌లో పది గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,100 ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.89,560 లుగా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,100, 24 క్యారెట్ల బంగారం ధర రూ.89,560 ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

# 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'

## ఆకట్టుకుంటున్న టీజర్..!




కల్యాణ్ రామ్ హీరోగా కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కల్యాణ్ రామ్ సరసన కథానాయికగా సాయి మంజ్రేకర్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రచార చిత్రాలు, టైటిల్ పోస్టర్, ఇటీవల వదిలిన ప్రీ-టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. హైవోల్టేజ్ యాక్షన్ సీన్స్, ఎమోషనల్ మూమెంట్స్ కలబోసిన ఈ టీజర్ ఆకట్టుకుంటోంది. అజనీశ్ లోకనాథ్ బ్యాగ్రౌండ్ స్కోర్ ఈ టీజర్ లో హైలైట్ గా నిలిచింది. విజువల్స్ కూడా ప్రత్యేక ఆకర్షణ అని చెప్పాలి. ఇక టీజర్‌లో విజయశాంతి వైజయంతి అనే పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించగా.. ఆమె కొడుకు పాత్రలో కల్యాణ్ రామ్ కనిపించారు. నెక్స్ట్ పుట్టినరోజు నాటికి పోలీస్ గా ఖాకీ డ్రెస్ లో చూడాలని వైజయంతి తన కుమారుడిని కోరుతుంది. అయితే, కొన్ని అనుకోని పరిస్థితుల్లో పోలీస్ అవ్వాల్సిన హీరో... కత్తి పట్టుకొని రౌడీల మీద యుద్ధానికి బయలుదేరినట్లు టీజర్‌లో చూపించారు. కాగా, తల్లీ కొడుకుల మధ్య ప్రేమ, వైరం, సెంటిమెంట్ నేపథ్యంలో 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమా రూపొందినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్ పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు సోహైల్ ఖాన్ ప్రతినాయకుడిగా నటించారు. శ్రీకాంత్ మేక, బబ్లూ పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## స్వాతంత్ర్య తిరుగుబాటు నేపథ్యంలో

# సంబరాల ఏటి గట్టు



గత కొంతకాలంగా మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ కెరీర్ ఆశాజనకంగా లేదు. అనుకోకుండా అతనికి యాక్సిడెంట్ అవడం, దాంతో సినిమాల నుంచి లాంగ్ గ్యాప్ రావడం జరిగాయి. ఆ తర్వాత రిలీజైన విరూపాక్ష మంచి సక్సెస్ అయింది. విరూపాక్ష తర్వాత మేనమామ పవన్ కళ్యాణ్ తో బ్రో సినిమా చేస్తే అది అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను ఆకట్టుకోలేకపోయింది. బ్రో తర్వాత సాయి తేజ్ సినిమాల నుంచి కాస్త గ్యాప్ తీసుకుని తన ఆరోగ్యాన్ని సెట్ చేసుకుని వచ్చాడు. రోహిత్ కేపీ అనే కొత్త దర్శకుడు చెప్పిన కథకు తేజ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లాడు. సంబరాల ఏటి గట్టు టైటిల్ తో రూపొందుతున్న ఈ భారీ పాన్ ఇండియన్ యాక్షన్ డ్రామా తేజ్ కెరీర్లోనే భారీ బడ్జెట్ తో తెరకెక్కుతుంది. ! సుమారు రూ.100 కోట్ల బడ్జెట్ తో నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రీసెంట్ గా ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్ చూశాక సినిమా రాయలసీమ ప్రాంతంలో జరిగే కథగా అర్థమైంది. ఇదిలా ఉంటే సంబరాల ఏటి గట్టు గురించి ఇప్పుడు ఫిల్మ్ నగర్ సర్కిల్స్ లో ఓ బజ్ వినిపిస్తోంది. ఈ సినిమా కథాంశం దేశ స్వాతంత్ర్య తిరుగుబాటు పై ఉంటుందని, బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేసి రాయలసీమ ఏరియాలో కరువును అంతం చేసిన వీరుడి కథగా తెరకెక్కుతుందని తెలుస్తోంది. మలయాళ నటి ఐశ్వర్యా లక్ష్మి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు కాంతార ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. సెప్టెంబర్ 25న సంబరాల ఏటి గట్టు రిలీజ్ కానుంది. ఈ సినిమా కోసం సాయి తేజ్ ఎంతో కష్టపడటంతో పాటూ ఈ మూవీపై తను ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు.

# శ్రీదేవిలా నటించాలనుంది!

అతిలోక సుందరి శ్రీదేవికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఎంతో మంది సెలబ్రిటీలు సైతం ఆమెను అభిమానిస్తుంటారు. రీసెంట్ గా ఓ ఫ్యాషన్ టూర్ లో పాల్గొన్న తమన్నా భాటియాకు ఓ ప్రశ్న ఎదురైంది. ఆన్ స్క్రీన్ పై ఎలాంటి తరహా పాత్రలు పోషించాలనుంది అని అడిగినప్పుడు తమన్నా క్షణం ఆలోచించకుండా వెంటనే శ్రీదేవి పేరు చెప్పింది. శ్రీదేవి 2018లో దురదృష్టవశాత్తూ బాత్ టబ్ లో పడి నీటిలో మునిగి చనిపోయిన విషయం తెలిసిందే. శ్రీదేవిపై తమన్నా తన అభిమానాన్ని ఈ ఈవెంట్ లో వెల్లడించింది. శ్రీదేవి సూపర్ ఐకానిక్ అని, ఆన్ స్క్రీన్ శ్రీదేవిగా నటించాలని కోరుకుంటున్నట్టు తమన్నా తెలిపింది. శ్రీదేవి మేడమ్ ను ఆరాధించే వ్యక్తుల్లో తాను కూడా ఒకరని తమన్నా ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది. స్టీరియోటైప్ పాత్రల నుంచి కామెడీ, డ్రామా వరకు ఎన్నో జానర్లలో పలు విభిన్న పాత్రలను పోషించి ఇండియన్ సినీ హిస్టరీలోనే మొదటి మహిళా సూపర్ స్టార్ గా శ్రీదేవి గుర్తింపు పొందారని తమన్నా చెప్పింది. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో శ్రీదేవి 50 సంవత్సరాలకు పైగా వివిధ రంగాల్లో కొనసాగారని, మిస్టర్ ఇండియా, సద్మా, హిమ్మత్ వాలా, ఖుదా గవా, లాడ్లా, ఇంగ్లీష్ వింగ్లీష్, మామ్ లాంటి గుర్తుండిపోయే సినిమాల్లో శ్రీదేవి నటించారని తమన్నా తెలిపింది. ఇక తమన్నా విషయానికొస్తే అమ్మడు ఆఖరిగా నీరజ్ పాండే దర్శకత్వంలో వచ్చిన సికిందర్ కా ముఖద్దర్ సినిమాలో నటించింది. ఈ సినిమాలో జిమ్మీ షీర్ గిల్, అవినాష్ తివారీ, రాజీవ్ మెహతా మరియు దివ్య దత్తా కీలక పాత్రల్లో నటించారు. ప్రస్తుతం తమన్నా తెలుగులో చేస్తున్న ఓదెల2 త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అశోక్ తేజ దర్శకత్వంలో వస్తున్న ఓదెల2ను సంపత్ నంది కథ అందిస్తూ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో తమన్నా నాగ సాధువుగా కనిపించనుంది. ఓదెల2 పై తమన్నా చాలానే ఆశలు పెట్టుకుంది. దానికి తగ్గట్టే రీసెంట్ గా రిలీజైన ఓదెల2 టీజర్ కూడా సినిమాపై అంచనాల్ని పెంచింది.



# బెట్టింగ్ యాప్స్‌కు దూరంగా ఉండాలి

### నటుడు సంపూర్ణేష్‌బాబు




బెట్టింగ్‌లపై ప్రముఖ సినీ నటుడు సంపూర్ణేష్‌బాబు కీలక వ్యాఖ్యలు చేశాడు. బెట్టింగ్ యాప్స్‌కు దూరంగా ఉండాలని ప్రజలకు పిలుపునిస్తూ ఓ వీడియోను విడుదల చేశాడు.. అందులో ఆయన మాట్లాడుతూ.. యువత బెట్టింగ్ యాప్‌లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. బెట్టింగ్‌ల వల్ల బాగుపడినట్టు చరిత్రలోనే లేదన్నాడు. ఇలాంటి వాటికి బానిసలయ్యే ముందు ఇంట్లో వారి గురించి ఆలోచించాలని కోరాడు. బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు. బెట్టింగ్ యాప్‌లపై ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో విపరీత చర్చ జరుగుతోంది. బెట్టింగ్ యాప్‌ల ద్వారా లక్షల రూపాయలు సంపాదించవచ్చన్న సోషల్ మీడియా ప్రమోషన్లతో ఎంతోమంది వాటి బారినపడి లక్షల రూపాయలు నష్టపోతున్నారు. ఈ క్రమంలో కొందరు తట్టుకోలేక ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. దీంతో ఈ బెట్టింగ్ యాప్‌లపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పోరు ప్రారంభించారు. వాటికి దూరంగా ఉండాలని యువతకు పిలుపునిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారానికి స్పందించిన సంపూర్ణేష్‌బాబు తనవంతుగా ఈ వీడియోను విడుదల చేసి బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చాడు.

# మరోసారి శర్వాతో అనుపమ

తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న హీరోయిన్లలో మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ కూడా ఒకరు. అ..ఆ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన అనుపమ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. శతమానం భవతి సినిమాతో పక్కింటి అమ్మాయి పేరును సంపాదించుకుంది అనుపమ. శర్వానంద్ హీరోగా సతీష్ వేగేశ్న దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో శర్వానంద్, అనుపమ మధ్య వచ్చిన సీన్స్ ప్రేక్షకుల హృదయాల్ని కట్టిపడేశాయి. శతమానం భవతిలో శర్వా- అనుపమ కెమిస్ట్రీ చాలా బాగా వర్కవుటైంది. 2017లో వచ్చిన ఆ సినిమా తర్వాత అనుపమ పలు సినిమాల్లో నటించింది కానీ శర్వానంద్ తో మళ్లీ కలిసి సినిమా చేయలేదు. వీరిద్దరి జంట ఆన్ స్క్రీన్ పై చూసిన వారంతా ఎప్పుడెప్పుడు వీరిద్దరూ కలిసి నటిస్తారా అనుకున్నారు. ఈ నేపథ్యంలోనే మళ్లీ ఈ జంట ఇన్నేళ్లకు కలిసి నటించబోతున్నట్టు తెలుస్తోంది. శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఏప్రిల్ నుంచి ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. అయితే ఈ సినిమాలో హీరోయిన్ గా అనుపమ పరమేశ్వరన్ ను ఎంపిక చేశారని సమాచారం. రీసెంట్ గానే చిత్ర బృందం ఈ విషయమై అనుపమని కలిసినట్టు తెలుస్తోంది. అనుపమ కూడా ఈ సినిమా చేయడానికి సుముఖంగానే ఉందని టాక్ వినిపిస్తోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే వీలుంది. రీసెంట్ గా అనుపమ నటించిన రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సూపర్ హిట్ అయిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో అనుపమ చిన్న పాత్రలోనే కనిపించినప్పటికీ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. దీంతో టాలీవుడ్ ఫోకస్ మొత్తం మళ్లీ అనుపమ వైపు మళ్లింది. ప్రస్తుతం నారీ నారీ నడుమ మురారీ సినిమాతో పాటూ అభిలాష్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న శర్వా, త్వరలోనే సంపత్ సినిమాను మొదలుపెట్టనున్నాడు.





# ఇకపై పవర్ఫుల్ విలన్ రోల్స్ చేస్తా : శివాజీ



'కోర్ట్' .. ఇప్పుడు అందరూ ఈ సినిమాను గురించే మాట్లాడుకుంటున్నారు. పోయిన శుక్రవారం విడుదలైన ఈ సినిమా, నాని బ్యానర్ కి పెద్ద హిట్ తెచ్చిపెట్టింది. ఈ సినిమాలో విలన్ రోల్ చేసిన శివాజీకి మంచి మార్కులు పడ్డాయి. తాజాగా ఓ యూ ట్యూబ్ ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో శివాజీ ఈ సినిమాను గురించి మాట్లాడారు. "గతంలో హీరోగా చాలా సినిమాలు చేశాను .. ఎంతో అంకితభావంతో కష్టపడ్డాను. అయినా నేను ఆశించిన స్టార్ డమ్ రాలేదు" అని అన్నారు. " ఎంతగా కష్టపడుతున్నా స్టార్ డమ్ రాకపోవడంతో, నాలో బాధ .. కసి పెరుగుతూ వెళ్లాయి. నాలో అదే పనిగా అంతర్మథనం జరుగుతూ వచ్చింది. అలాంటి పరిస్థితులలో నా దగ్గరికి 'మంగపతి' పాత్ర వచ్చింది. కథ వినగానే నన్ను మంగపతి పూనేశాడు. ఇంత కాలంగా మనం ఎదురుచూస్తున్నది ఇలాంటి రోల్ కోసమే కదా అనిపించింది. అందుకే ఎంతమాత్రం ఆలోచన చేయకుండా ఓకే చెప్పేశాను" అని అన్నారు. "చిన్నప్పటి నుంచి కూడా నేను ఎస్వీ రంగారావు .. రావుగోపాలరావు .. నాగభూషణం .. నూతన్ ప్రసాద్ వంటి వారి విలనిజాన్ని ఎంజాయ్ చేస్తూ వచ్చాను. డైలాగ్స్ తోనే వాళ్లంతా గొప్ప విలనిజాన్ని పండించారు. అలాంటి ఒక పాత్ర చేయాలనుకున్న నాకు ఈ సినిమాతో ఆ ముచ్చట తీరింది. హీరోగా నేను అనుకున్న స్టార్ డమ్ ను విలన్ రోల్ తెచ్చిపెట్టడం విశేషం. ఇకపై పవర్ ఫుల్ విలన్ రోల్స్ వస్తాయని ఆశిస్తున్నాను" అని అన్నారు.